తేది. 05-11-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము

# ఆనందము నీలోనే ఉన్నది

ప్రతిమానవుడు అశోక చక్రవర్తే. అశోకుడనగా శోకము లేనటువంటివాడు. అతనే ఆత్మ సామ్రాజ్యమునకు ఆధిపత్యము వహించుటకు అర్హుడౌతాడు. పుట్టినది మొదలు గిట్టునంత వరకు, తెల్లవారి మొదలు రాత్రి నిద్రించునంత వరకు ప్రతి మానవుడు ఆనందము నిమిత్తమై అనేక కర్మలు ఆచరిస్తున్నాడు. ఏ చిన్నపని చేసినప్పటికీ ఆనందమును నోచుకోలేకపోతున్నాడు. ఆనందము ఎక్కడ ఉన్నదని అనే విషయాన్నికూడను విచారించుకోలేకపోతున్నాడు.

ప్రతి మానవునకు ఆనందము లోపల వెలుపల క్రింద మీద చుట్టూ సర్వత్ర ఉంటున్నది. ఇట్టి ఆనందము తన చుట్టూనే ఉండికూడను మానవుడు దీనిని గుర్తించకోలేక దుఃఖములో మునిగిపోతున్నాడు. కారణము ఏమిటి? ఆనందము ఒక నిధి. నిధిని కాపాడే నిమిత్తమై ప్రతి మానవుడు అనేక రకములైన పద్ధతులు చేకూర్చుకుంటాడు. ఇంటిలో ఏదైనా నిధి ఉంటున్నాదంటే గేట్ దగ్గర కాపలాగ గూర్ఖాని నియమించుకొని నిధిని రక్షించుకోటానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. అదే విధముగనే ఆనందము ఒక నిధి. అయితే దీనిని కాపాడే నిమిత్తమై దీని కూడను కొన్ని రక్షణలు కావాలి. దీన్ని ఏది కాపాడుతున్నాది. అహంకారమనే సర్పము దీనిని కాపాడుతున్నాది. ఈ అహంకామనే సర్పమును నిర్మూలము గావించినప్పుడే నీవు ఈ నిధిని నిర్భయముగా పొందడానికి అర్హుడౌతావు. అది నిధి చుట్టూ తిరుగుతూ ఉండినంతవరకు నీవు ఏ మాత్రం ఈ నిధిని పొందలేవు. కనుక మొట్టమొదట ఈ అహంకారమును నిర్మూలము చేసుకోవాలి.

నిప్పును నివురు కప్పినట్టుగా ఈ ఆనందమును అహంకార మమకారములనే నివురు కప్పింది. ఈ నివురు మనము ఊదినపుడు నిప్పు మనకు కనిపిస్తుంది. అయితే ఈ నివురు ఎక్కడనుండి వచ్చింది. నిప్పునుంచే వచ్చింది. నిప్పునుండి వచ్చిన నివురు నిప్పునే కప్పివేస్తుంది. నివురును ఊదితే నిప్పు కనుపిస్తుంది. అదే విధముగనే ప్రతి మానవునియందు ఈ అహం

sri sathyasai vachanamrutam

అనేది ఆత్మనుండే ఆవిర్భవిస్తుంది. ఈ ఆత్మనుండి ఆవిర్భవించిన అహం అనే నివురు సాధనలచేత నిర్మూలము చేసుకోవాలి.

**జ్ఞానము వలన కైవల్యము**

ఏమిటి మనము చేయవలసిన సాధన. సాధన వలన మనకు లభించేది ఏమిటి? నవ విధమార్గములను బోధిస్తూ వచ్చింది వేదాంతము.

**శ్రవణం కీర్తనం విష్ణోఃస్మరణం పాదసేవనం**
**అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం.**

అన్నీ కూడను కొన్ని మార్గములుగా గమ్యమును చేరటానికి రోడ్లుగా నిర్మించాయి. ఈ కర్మలన్నీ మనకు అందించే ఫలితము ఏమిటి? ఈ సాధనలన్నీ మోక్షాన్ని అందించటం లేదు. కేవలము చిత్తశుద్ధిని మాత్రమే కలిగిస్తున్నాయి. చిత్తస్యశుద్ధయే కర్మః కర్మ ద్వారా చిత్తశుద్ధి మాత్రమే ఏర్పడుతుంది. అంతేగాని మోక్షమునందించే అధికారము లేదు. ఈ కర్మలకు ఎన్ని యజ్ఞయాగక్రతువులు చేసినప్పటికిని ఇవి కేవలము స్వర్గము వరకు మాత్రమే ప్రయాణము చేయిస్తాయి. క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి. ఈ పుణ్యము క్షీణించేటప్పటికి తిరిగి మనుష్యలోకమునకు రావలసివస్తుంది. ఇవే వీ జన్మరాహిత్యమును అందించలేవు. అయితే కర్మలు ఎందుకు చెయ్యాలి. చిత్తశుద్ధి లేక జ్ఞానసిద్ది మనకు లభించదు. జ్ఞానసిద్ధి కలుగకుండా మోక్షప్రాప్తి మనకు కలుగదు. కర్మల ద్వారా చిత్తశుద్ధి, చిత్తశుద్ధి ద్వారా జ్ఞానము. జ్ఞానాదేవతు కైవల్యమ్. జ్ఞానము వలన కైవల్యము లభిస్తుంది.

ఈ ఆనందము మనమే అయిఉండి కూడను ఈ ఆనందమును మనకు మనము గుర్తించుకోలేక పోతున్నాము. ఆనందము ఎక్కడో లేదు. వస్తువు యందు ఆనందము ఏమాత్రము లేదు. వ్యక్తులందు ఏ మాత్రము ఆనందము లేదు. ఇది కేవలము తాత్కాలిక ఆనందాన్ని అందిస్తున్నాయి. ఇది ఆనందమని చెప్పటానికి వీలుకాదు. సంతోషము. తోష మనగా అందించటము. ఏమిటి సం (Some) కొంచెము అందించేది. సంతోషమునకు ఆనందమునకు చాలా difference ఉంటున్నాది. ఆనందము హృదయముతో కూడినది. సంతోషము headలో చేరినది. head కేవలము responsibilityగా ఉంటుంది. heart



sri sathyasai vachanamrutam

rightగా ఉంటుంది. ఒక rightకి responsibilityకి ఎంత difference చూడండి. Rightకి ఎప్పుడూ fight చెయ్యాలి. Responsibility మీరు ఉద్యోగము చేసేటటువంటి వారు రిటైర్ అయ్యేంతవరకు ఆఫీసులో కూర్చోవచ్చు. ఇది responsibility. ఇది రిటైర్ అయ్యేంతవరకు రిటైర్ అయిన తరువాత ఆ ఆఫీసుపై బాంబుపడినా అతనికి లెక్కలేదు. కానీ heart అలాంటిదికాదు. right ఉంది life ఉండినంతవరకు ఈ right తగిన అధికారముతో ఉంటున్నాది. ఈ ఆనందము మనకు ఒక్క తూరి లభించెనా తిరిగి పోదు. ఈ ప్రపంచములో మూడు వస్తువులుంటున్నాయి. ఒక వస్తువు పోతేరాదు. రెండవది వస్తే పోదు. మూడవది రాదు, పోదు. పోతేరాదు అది అజ్ఞానము వస్తే పోదు. అదిజ్ఞానము. పోదురాదు అది బ్రహ్మ. మానవత్వములో హాని రానటువంటి ఆనందము మనయందే ఉంటున్నది. పోయే ఆనందము తిరిగిరాదు. వచ్చిన దుఃఖము తిరిగిపోదు. హానిరాని తత్త్వాన్ని మనం పొందాలి. అది మనయందే ఉంటున్నది.

**ఆనందము బయట లేదు**

వస్తువుయందే ఆనందము ఉంటే ఎందుకు మనము వస్తువుతో ఆనందము అనుభవించకూడదు. అన్నమంటే ఆకలి సమయములో ఎక్కువ ఇష్టముగా ఉంటుంది. వడ్డించినప్పుడు చాలా సంతోషమవుతుంది. కానీ బాగా భుజించి కడుపు నిండేటప్పటికి నీకు ఇష్టమైన పదార్థములు వడ్డించినప్పటికిని నాకు వద్దని కోప్పడతావు. నిండిన తరువాత కించిత్తైనను మనము ఆశించము. వాని వల్ల ఏ మాత్రము ఆనందము ఉండదు. అప్పుడు విసుగుకూడా పుడుతుంది. నిజముగా అన్నములో ఆనందమే ఉంటే విసుగు ఎందుకు పుట్టాలి. Temporary happiness is not bliss. ఈ వచ్చిపోయేటువంటిదంతా కూడను కేవలము ఆనందము కాదు సంతోషములే. మనకు దుఃఖము ఉంటున్నాది. దుఃఖము దేనికోసం వచ్చింది. ఎవరో మరణించటము చేత దుఃఖము వచ్చింది. అయితే ఈ మరణము దుఃఖము నిచ్చిందా లేదు. మరణము నీకు దుఃఖము నివ్వలేదు. ఎవరో ఎంతమంది చనిపోతున్నారు. ఆ మరణము నీకు దుఃఖము నిస్తుందా! కాదు. death అయిన మనిషికి నీకు connection ఉండటం వల్ల అది నీకు దుఃఖము ఇచ్చింది. నా వాడు అనే అభిమానము చేత అతను

sri sathyasai vachanamrutam

మరణించిన తరువాత ఆ దుఃఖము నిన్ను బాధిస్తున్నాది. అభిమానము నీకు దుఃఖము నిచ్చింది. మరణము దుఃఖము నివ్వలేదు. దుఃఖము, ఆనందము అనేది వస్తువులతో మనము connection చేసుకుంటున్నాము.

ఒక చిన్న ఉదాహరణము. పిల్లలంతా ఉన్నారు. ఒక తండ్రికి ఒకే కుమారుడు పుట్టాడు. పాపం ఆ కుమారుడు అనేక రకములుగా పెంచి పెద్దచేసి చదివించాడు. foreign పంపించాడు. ఏదో తనకున్నది అప్పునోసప్పునో చేసి, ఆస్తిపాస్తులు అమ్ముకొని foreign పంపించాడు. వీడు చదువుకొని వచ్చాడు. ఆధునిక మాదిరి. తల్లితండ్రులు అమాయకులు. మా అబ్బాయికి పెండ్లి చేయ్యాలి. అంతదూరము పోయి చదువుకొని వచ్చేశాడు. ఇంటికి గౌరవ మర్యాదలు ఇచ్చే అమ్మాయిని పెండ్లి చేయాలనుకున్నారు. అప్పుడు అబ్బాయిని అడిగారు. అబ్బాయి నీ మేనత్త కూతురు ఉంటున్నది. ఆమెను పెండ్లి చేసుకుంటావా అని No I want only graduate girl అన్నాడు. పల్లె పిల్ల నాకక్కరలేదన్నాడు. విద్యార్థిగా ఉన్న graduate girl కావాలన్నాడు. foreign పోయి వచ్చాను. ఇంత మొరటు వాళ్లను నేను చేసుకోవటం ఏమాత్రం అనుకూలం కాదన్నాడు. తల్లిదండ్రులు చాలా బాధపడ్డారు. ఇంత చదివించి నాకు ఈ చదువుకునే పిల్లలు మన ఇంటికి వస్తే వంట ఇంట్లో పనిచెయ్యాలి. ఇల్లు సర్దుకోవాలి. బట్టలు ఉతకాలి. మా సేవ చేయాలి. ఒకే కొడుకు కాబట్టి అలాంటి బిడ్డ మాకు వస్తే ఎంత బాగుండేది. చదువుకున్న బిడ్డను కావాలంటున్నాడే ఏమి చేసేదని ఇద్దరు బాధపడ్డారు. సరే ఏమి చేస్తారు వారు. వీడు మొండిపట్టుపట్టాడు. ఇది modern educationయొక్క result అప్పుడు వానికి లొంగిపోవలసి వచ్చింది. ఎందుకంటే ఒకే కొడుకు. సరే ఒక B.A. graduateని చూశారు. అబ్బాయిని తీసుకువెళ్ళారు. ఒకరికొకరిని చూపించారు. engagement జరిగింది. ఆ boy వచ్చి friendsతో my life is entire happiness అన్నాడు. ఎంత సంతోషం వానికి! అంత happyగా ఉన్నాడు. నేను కోరిన graduate girl చిక్కిందని marriage అయింది.

15 రోజుల తరువాత అమ్మాయి వీరింటికి వచ్చింది. 2nd day తెల్లవారి లేచినాడు. Sofa పై కూర్చున్నాడు. My dear wife bring coffee for me అన్నాడు. ఆమె

sri sathyasaivechanamrutam

చెప్పింది. I am a graduate you are a graduate why don't you prepare coffee for me అప్పుడు చెప్పాడు. My life is full of darkness అని happiness ఎంతకాలము ఉండినది. అనుకూలముగా ఉండినంతవరకు happy అంటారు. ఇష్టము విరుద్ధముగా ఉండేటప్పటికి darkness అంటారు. కాబట్టి ఇది blissకి ఏ మాత్రము సంబంధము లేదు. bliss అనేదానికి no beginning no ending ఆది అంతము లేదు. Ocean లోపల ఎన్నో అలలు వస్తున్నాయి. ఏది beginning ఏది ending అని చెప్పటానికి వీలులేదు. నీవు ఎంచుకోవటానికి ఎక్కడ ప్రారంభిస్తావో అదే beginning ఎక్కడ అలసిపోయి నిలిపివేస్తావో అదే ending. అంతేకాని ఈ waves కి beginning లేదు. ఏ దానికి beginning లేదో దానికి ending నిర్ణయించటానికి సాధ్యము కాదు. ఆది, అంతము లేనిదే ఆనందము అది నిజమైన ఆనందము. అది నీలోనే ఉంటున్నది. ఆనందము నీలో పెట్టుకొని ఎక్కడో వెతకటానికి ప్రయత్నిస్తున్నావు.

**ఆనందము నీలోనే ఉన్నది**

చిన్న ఉదాహరణము. నీవు నిద్రించావు. నిద్రించిన తరువాత ఎక్కడికో పోయినట్లుగా కలవచ్చింది. అక్కడ ఇష్టమైన పదార్థములంతా భుజించినట్లుగా కలవచ్చింది. బాగా ఆనందించావు. తరువాత ఇంకెక్కడికో వెళ్ళావు. నీ అభీష్టము నెరవేరినట్లు అక్కడ సంతోషమును అనుభవించావు. డిన్నరుకు వెళ్ళినపుడు సూటు, బూటు అన్నీ వేసుకొని వెళ్ళావు. అక్కడ ఆనందించినట్టుగా కలగన్నావు. కానీ ఏమీ చూడలేదు. ఏమీ తినలేదు. ఏ డ్రస్సు వేయలేదు. ఆనందము ఎక్కడనుండి వచ్చింది. ఆ సూటు, బూటు హేట్ అన్నీ నీవు కల్పించుకున్నవే. అవన్నీ నీవే కల్పించుకున్నావు. ఎవ్వరూ నిన్ను డిన్నరుకు పిలువలేదు. నిన్ను నీవే సృష్టించుకున్నావు. ఆ స్వప్నములో నిన్ను ఎవరు సృష్టించారు. అంతా mind creation అన్నింటికి మైండే మూలకారణముగా నిల్చింది. అక్కడ ఎవరు ప్రత్యేకముగా సృష్టించలేదు. అన్నింటిని తనకుతానే సృష్టించుకున్నాడు. ఏతావాతా దీనియొక్క అంతరార్థమేమంటే దుఃఖము ఆనందము తనకుతానే సృష్టించుకొంటున్నాడు.

మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః. ఎట్లా ఒక తలుపు ఉంది. తలుపుని

srisathyasaivachanamrutam

lock చేశావు. నీ దగ్గర ఒక key ఉంది. ఆ key తీసుకుపోయి lock లో పెట్టావు. left side turn చేశావు. open అయింది. Right side turn చేశావు. close అయింది. same lock, same key, opening and locking ఏమిటి కారణము turning దీనికి కారణము. నీ హృదయమనేది ఒక lock నీ మైండ్ key. God side turn చేస్తే detachment. World side turn చేస్తే attachment. కాబట్టి attachment detachmentకు మైండే కారణం. కనుక నీవు మనసును కంట్రోలు చేసుకోవటానికి ప్రయత్నము చేయి. మనసులోనే ఉంది సర్వము.

**పాపమనగ వేరు పరదేశమున లేదు**
**తాము చేయు పనుల తగిలియుండు**
**దేవుడనగ వేరు దేశమందున లేదు**
**దేవుడుండు తనదు దేహమందె.**

కనుక అన్నీ మనయందే ఉంటున్నాయి. దిన దినము ఊడ్చి, అలికి, సున్నము వేసి, మెత్తి ఇంటికి అలంకరణ చేస్తున్నాము. అట్లే దేహమునకు అలంకరణ చేస్తున్నాము. ఈ ఎంతవరకు లోపల? జీవుడు ఉండినంత వరకే. ఇది లేకపోతే decoration చేసినా ప్రయోజనము ఉండదు.

దేహము ఒక బండి వంటిది. mind horse వంటిది. horse ముందు cart వెనుక పెడితే ప్రయాణము సులభముగా జరుగుతుంది. horseకి మంచి ఆహారము ఇస్తే బండిని చక్కగా ఈడ్చుకొని పోతుంది. కానీ ఈనాడు horse కు ఆహారము ఇవ్వటము లేదు. Horseను ముందు పెట్టటం లేదు. Horse back cart front. అంటే ఎట్లా చేస్తున్నాము. ఇప్పుడు bodyకి మొట్టమొదట comfort ఇస్తున్నాము. Mindకు ఏ మాత్రం comfort ఇవ్వటం లేదు. దీనివలనే ఇవన్నీ వుల్టాసీ దాగా మారిపోయినది. తెల్లవారి లేచినది మొదలుకొని రాత్రి పరుండేంత వరకు దేహానికి సంబంధించిన విషయములే మనం యోచిస్తున్నాము. తినటము, త్రాగటము, డ్రస్సు వేసుకోటము, మేకప్ చేసుకోటం Officeకి పోవటం ఇవన్నీ కూడను దేహసంబంధమైనవే. దేహానికి ప్రొద్దున్న కాఫీ, మధ్యాహ్నం లంచి, డిన్నరు ఇన్ని

sri sathyasai vachanamrutam

ఆహారములు ఇస్తున్నాము. మైండ్‌కు ఏమి ఆహారము ఇస్తున్నాము. ఎంత వీక్ అయిపోతుంది.

వీక్ మైండుకు వీక్ thoughts వస్తాయి. బలం చేయాలి. సత్ప్రవర్తన, సచ్చింతన, సర్వేశ్వర ప్రేమ ఇవంతా foodగా ఉంచాలి. ఈ ఆహారము దానికి అందించటం లేదు. Bad company, bad ideas, bad thoughts ఇవంతా badలో ప్రవేశిస్తున్నాది. కనుక మనము badగా మారిపోతున్నాము. అందువలనే Tell me your company I shall tell you who you are. ఎలాంటి వారి సహవాసము చేస్తారో అలాంటివారి బుద్ధులే మనకు వస్తాయి. కనుకనే సత్సంగము అవసరమన్నారు. మంచిలో చేరటానికి తగినంత ఉత్సాహప్రోత్సాహములు చూపించాలి. ఆ కంపెనీ ఎందుకొరకు తనయందున్న ఆనందమునే తాను ఆవిర్భవింపచేసుకోవాలి. తనలో లేనిదానిని తాను తెచ్చుకోటానికి ఏ మాత్రము అధికారము లేదు.

తనయందున్న ఆనందమును తాను అభివృద్ధి గావించుకొని తద్వారా తానే ఆనందించాలనుకుంటే దీనికి తగిన మార్గము ప్రేమ మార్గ మొక్కటే. ఎందుకంటే లోపల ప్రేమ, బయట ప్రేమ, చుట్టూ ప్రేమ, మన యందున్న ప్రేమ తరిగిపోదు. చిన్న ఉదాహరణ. ఒక మట్టి జగ్ ఉంటున్నాది. ఈ జగ్‌లో నీరు పోసి ఎవరు touch చేయకుండా ఉట్టిపైన పెట్టి ఉంచుతే రెండు దినములైన తరువాత water level తగ్గిపోతుంది. ఈ మట్టి అంతా పీల్చుకుంటుంది ఆ వాటర్‌ను. అందువల్ల దాని level తగ్గిపోతుంది. కానీ జగ్గు నిండుకు నీరుపోసి చుట్టూ నీరుంటే పాత్రలో ఈ జగ్గును పెడితే ఈ నీరు ఒక drop కూడా తగ్గదు. చుట్టూనీరు జగ్గులో నీరు రెండూ ఉండుటవలన ఈనీరు తగ్గిపోవటానికి అవకాశము లేదు. నీలో ప్రేమ మాత్రం ఉంటుండి నీ చుట్టూ ప్రేమకు సంబంధించిన వాతావరణమే లేకపోతే నీలో కూడా తగ్గిపోతుంది. చుట్టూ కూడను ప్రేమకు సంబంధించిన వాతావరణమే లేకపోతే నీలో కూడా తగ్గిపోతుంది. చుట్టూకూడను ప్రేమమయం చేసుకోవాలి. అందుకే సత్సంగము చాలా అవసరము.

అందువల్ల నీలో మంచి భావములు ఉండినప్పుడు నీ చుట్టూ కూడా మంచి భావములు ఉంటే దాంట్లోనే చేరాలి. ఈ భావములు ఉన్నవారు చేరకపోతే వారికి good bye చెప్పి నీవు

srisathyasaivachanamrutam

వెనుకకు రావాలి. వారితో ద్వేషము మనము పెంచుకోనక్కరలేదు. నమస్తే అంటే చాలు. ఈ విధముగా దానినుంచి మనము దూరముకావాలి. ఆ విధమైన ప్రయత్నమును ఈనాడు మానవుడు చేయటం లేదు. Hellow అంటే Hellow అంటూ ఉండాలి. మంచిదా చెడ్డదా విచారణశక్తిలేదు. Discrimination power పోయింది. ఈనాడు discrimination ఎట్లా చేస్తున్నారంటే మనము like అయిన దానిని సమర్థించటము తాగేవాడు. మిగతావారి దగ్గరకు పోయి నీవు తాగుతున్నావు అంటే ఈ తాగేది ఎంత గొప్పదో వాడు వర్ణిస్తాడు. దానివల్ల mental worry పోతున్నది. ఈ unconsciousలో ఉండి ఈ worry మరచిపోటానికి అవకాశము ఉంటుంది. అని తాను సమర్థించుకొని చెప్పుకుంటాడు. ఈ విధముగా నీవు మరచిపోవటానికి ప్రయత్నం చేస్తే మరింత బలహీనుడవైపోతావు. ఏవో కొన్ని దుఃఖములు మరచిపోదామనుకుంటే క్రమక్రమేణా నిన్నే మరపిస్తుంది. మొట్టమొదట ఆ drink నీలో చేరుతుంది. తరువాత నీవే drink అయిపోతావు. దానివలన వచ్చిన ప్రయోజనము ఏమిటి? కనుక నీవు చెడ్డవాడవైపోతావు. ++ రెండూచేరి ఒకటైపోతాయి. అట్లా కాకూడదు. మంచిదానిలో మనము చేరాలి. అక్కడే discrimination is it good or bad, right or wrong హృదయసాక్షిగా రావాలి. అదే conscious అనేది.

**మంచి భావములతో మెలగండి**

అంతేగానీ బయటి ప్రపంచము వాతావరణము తగినట్లుగా నీవు మారకూడదు,. ఎవరైనా ఏమైనా అనుకోనీ నీ సుఖమును నీవు కోరాలి. ఎవరికోసమో నీవు పాటుపడితే రేపు అనుభవించేవాడు నీవే కనుక Society ఏమోచెప్తుతుంది. Societyకి మనము ఆదర్శప్రాయులుగా నిల్వాలి. ఒకవేళ Society నిన్ను ధిక్కరిస్తే నీవు కూడను Society తో వాదన వెయ్యి. It is not good this is good అని నీవు నీ విశ్వాసమును develop చేసుకో. కనుక ఈ fight చేసేశక్తిని ఈనాడు మనము అభివృద్ధి చేసుకోవాలి. ఎవరో వచ్చి ఏదో చెబితే అరెరె ఈ భక్తుడు సాధకుడు అని అవమానముగా తలదించుకుంటాడు. ఆ బలహీనతే ఉండకూడదు. ఏమి నీకు అవమానము నేను తాగుబోతునంటే అవమానము లేదు. భగవంతుని భక్తుడను అంటే ఏమి అవమానమొచ్చింది. కనుక దీంట్లో ఏ మాత్రము

sri sathyasai vahamrutam

మనము భయపడనక్కరలేదు. నాయిష్టం అంతేగాని నీవెవరు అడగటానికి My desire who are you? నీకు ఏమి సంబంధము లేదు. దీనిలో ఈ రకమైన fightతో ఈ సత్యాన్ని సాధించాలి. కానీ ఈనాడు అదిలేదు.

వారితో వీరితో చేరి ప్రపంచము కోసం సంబంధించినట్లుగా ఉండి ఈ ప్రపంచమును తృప్తిపరచాలని మనము అన్ని విధముల బలహీనమైపోతున్నాము. ప్రపంచముయొక్క తృప్తి కాదు నీకు కావలసినది. పరమాత్మునియొక్క తృప్తికావాలి. ప్రపంచము విడిచేటప్పుడు నీ ఈ సంసారము వెంటరాదు. నీ సంస్కారము వెంటవస్తుంది. సంస్కారము పెంచుకోవాలిగాని సంసారముకాదు. సంసారములో నీ కర్తవ్యము నీవు నిర్వర్తించు అంతేగాని మిగతా Society తో నీవు ఎక్కువ పెట్టుకోకు. అయితే Societyకి సేవచెయ్యి. నీకు మంచిదని తెలిసినప్పుడు నీవు సేవచెయ్యి. ఏ మాత్రం తప్పులేదు. కానీ వ్యక్తుల కోసం చెయ్యకూడదు.

Self satisfaction కావాలి. ఈ self satisfaction ఎప్పుడు మనకు వస్తుంది. Self confidence develop చేసుకున్నప్పుడే self satisfaction వస్తుంది. ఈ confidence సరిగా ఉంటుండాలి. ఈ confidences no reason, no reason confidence is beyond reason. ఎందుకు నీవు Godను ప్రేమిస్తున్నావని అడిగితే ఎందుకు నీవు తల్లిని ప్రేమిస్తున్నావని నీవు అడుగు. She is my mother అంటాడు వాడు. He is my God అను. ఈ right కై నీవు fight చెయ్యాలి. నీ mother ను నీవు ప్రేమించటానికి ఏమి reason, no reason only one reason. She is my mother అదేవిధముగా దేవుని ప్రేమించటం ఎందువలన? He is my God. no reason. It is my confidence. ఈ confidence పైననే నీకు satisfaction వస్తుంది. ఎప్పుడు satisfaction వచ్చిందో అప్పుడు Sacrifice చేస్తావు. ఈ Sacrifice ఎప్పుడు చేస్తావో అప్పుడే realisation వస్తుంది. Self confidence foundation. Self satisfaction self sacrifice self realisation is life. మన life అంతాకూడను self మీద ఆధారపడిఉంది.

Self అంటే ఏమిటి? Selflessness. self is God. Self అనగా ఈ



sri sathyasai vachanamrutam

bodyకి సంబంధించినది కాదు. ఆత్మకు సంబంధించినది. చిన్న ఉదాహరణ. పిల్లలందరికీ అనేక పర్యాయములు చెప్పాను. This is my body I am not the body I am separate from body. My body, body is separate you are separate. Who am I అని అడగాలి. I am not body. I am not soul. I am I అని వేదాంతమునందు నేతినేతి not this not this. కనుకనే body instrument. నిద్ర లోపల ఏమీ లేవు. అన్నీ పోయాయి. అప్పుడు ఆనందముగా ఉన్నావు. ఈ ఆనందము ఎక్కడ నుండి వచ్చింది! బయటి నుండి వచ్చిందా? నీనుండే వచ్చింది. Real bliss నీనుండే వచ్చింది. నీలోనే ఉంటున్నది. Artificial bliss బయట తట్టు ఉంటున్నాది. ఎంత ఇచ్చిందో అంతా తీసుకుంటున్నాది. ఇది కనుక Artificial bliss కోసం మనం try చేయకూడదు. అదీ ఉండవలసినదే. ప్రపంచములో మనము ఉండినంతవరకు మర్యాద, Money, house, respect ఇవన్నీ ఉండవలసిందే. కాని దీనినే మనము ప్రధానముగా తలచకూడదు. ఎంతమంది ఎన్ని విధముల పోయారు.

**జనకుడు రాజయోగి**

ఒకనొక సమయము లోపల జనకుడు విచారణ చేస్తూ వచ్చాడు. అతడు రాజయోగి. రాజయోగి అంటే కర్తవ్యాన్ని నిర్వర్తించుకుంటూ లక్ష్యమును దైవముపైన పెట్టుకోవటం. ఈ విధముగా ఉన్నాడు. discrimination చేస్తూఉండేవాడు. What is truth what is right అని ఈ విధంగా యోచన చేసేవాడు. ఒకనాడు చక్కగా భోజనము చేశాడు. పరిచారకులంతా విసురుతున్నారు. ఆనాడు కరెంటు పంకాలులేవు. కొంతమంది కాళ్ళు వత్తుతున్నారు. రాణిగారు ప్రక్కన నిలబడింది. భోజనము చేయటం వలన జనక చక్రవర్తికి నిద్రవచ్చింది. రాణిగారు చెప్పింది. serventsని వెళ్ళిపోండని. రాజుగారికి distrubance ఉండకూడదని. అతడు రెస్టు తీసుకుంటున్నాడు. వెళ్ళిపోమన్నది. వారు వెళ్ళారు. జనకుడు నిద్రపోయాడు. ఆమెకూడా ఏమీ distrub చేయలేదు. ఆమెకూడా పడుకుంది. రెండుగంటలు అయింది. దానికి 3 ఘడియలంటారు. లేచాడు. నేనెవరు నేనెవరు ఏది నిజము ఏది నిజము. నిద్రలో స్వప్నము వచ్చింది. ఆ స్వప్నము లోపల పరరాజులందరూ తనపైన దండెత్తి వచ్చారు. అతనిని ఓడించారు. రాజ్యమునుండి తరిమిగొట్టారు. అరణ్యములో సంచారము చేస్తున్నాడు.

ఆకలి ఎక్కువైంది. ఆకలి ఆకలి అని అరణ్యమంతా తిరుగుతున్నాడు. పాపం ఒక చెట్టు క్రింద అడవి జాతి వారు ఒక తట్టలో అన్నం తింటున్నారు. వారి దగ్గరకు పోయి అన్నం అన్నం అన్నాడు. ఆ అడవి జాతివారు అన్నం ఆకులోపెట్టి ఇచ్చారు. ఆకలితో తిందామనుకుంటే గ్రద్దవచ్చి ఆకును పట్టుకుపోయింది. అన్నము కూడను లభించలేదే. ఆకలి అని మెలకువ వచ్చింది.

చూసేటప్పటికి ప్యాలస్‌లో రాణిగారు ఉన్నారు ప్రక్కన. తాను సోఫాపైన పడుకున్నాడు. వజ్రవైఢూర్య మరకత పుష్ప రాగాలతో తులతూగుతున్నది రాజ్యము. చూశాడు. అంతా పిచ్చిగా ఉంటున్నాది. కలలో అన్నము లభించకుండా పోయింది. అది నిజమా ఇది నిజమా ఇదే question ఆయనకు. ఆయనతో రాణిగారు మహారాజా ఏమీ లేదు అన్నది. అది నిజమా! ఇది నిజమా! అని జనకుడు అడగసాగాడు. పురోహితుని పిలిపించింది. జ్ఞానులను పిలిపించింది. అందరూ వచ్చారు. వసిష్ఠుల వారు యోగదృష్టితో గ్రహించారు. అది నిజముకాదు. ఇది నిజము కాదు. నీవు నిజము. అందులో నీవు ఉన్నావు. అది ఇది కాదు. ఇది అది కాదు. స్వప్నము జాగ్రత్త కాదు. స్వప్నము కాదు. కానీ జాగ్రత్త లోను నీవున్నావు. స్వప్నములో నీవున్నావు. నీవు Omnipresent చూశావా. అప్పుడు I am I అది realisation. Past is Past forget the past do not guess future live in the present , this not ordinary present omnipresent. Past result present లో ఉంది. future result present లో ఉంది. రాత్రి ఏమి తిన్నావో దాని త్రేపు వస్తుంది. ఏ విత్తనము వేస్తామో ఆ మొక్క వస్తుంది. Future దీంట్లోనే ఉంది. Past దీంట్లోనే ఉంది. అందుకే present omnipresent. Do not worry about future or past. That is happiness.

**(తేది. 05-11-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasaivachanamrutam